హైదరాబాద్ వార్త

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ : కలెక్టర్ హరి చందన దాసరి

హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఔన్నత్యానికి బతుకమ్మ పండగ ప్రతీక గా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. ఈమేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై గౌరీ పూజ నిర్వహించి మహిళా ఉద్యోగులతో కలిసి వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ప్రకృతితో ముడిపడి ఉన్న ఒక ప్రత్యే కమైన పూల పండగ అని అన్నారు. తెలంగా సామూహిక జీవన విధానానికి, ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండగ నిదర్శనమన్నారు. బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళామహిళా అధికారులు, ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఈ వెంకటాచారి, సిపిఓ డాక్టర్ సురేందర్, బీసీ సంక్షేమ అధికారి జి ఆశన్న, వివిధ శాఖల మహిళా అధికా రులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి

భారీ 'బతుకమ్మ'కు రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యం గా సరూరనగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 63 అడుగుల భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మన తెలంగాణ బతుకమ్మ రెండు విభాగాల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో స్థానం సంపాదించుకుంది. అతిపెద్ద బతుకమ్మగా, అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడారు.

రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన భారీ బతుకమ్మ దృశ్యం

ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సజ్జనార్

-చూసి షాకైన ప్రయాణీకులు..!

హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త
టీజీఎస్ ఆర్టీసి ఎండిగా చివరి రోజు ఆర్టీసి బస్సులో ప్రయాణించారు వి.సి.సజ్జనార్.ప్రజారవాణాతో తన అనుబంధాన్ని వ్యక్తం చేస్తూ ఆర్టీసి బస్సులో ప్రయాణించారు. ఆర్టీసి ఎండిగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై అనుబంధాన్ని వ్యక్తం చేస్తూ..ఆర్టీసి బస్సులో ప్రయా ణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపూల్‌లోని టెలిఫోన్ భవన్ బస్‌స్ట ప్ నుంచి బస్ భవన్ వరకు ఉప్పల్ డిపోకు చెందిన 113 ఐ/ఎం రూట్ బ స్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ దగ్గర టికెట్ తీసు కున్నారు. అనంతరం ప్రయాణికులతో ముచ్చటించారు.హైదరాబాద్ నగర పోలీస్‌కమిషనర్‌గా విసి సజ్జనార్ బదిలీ అయిన విషయం తెలిసిందే. సోమవా రం ఆర్టీసి ఎండిగా ఆయన విధులు చివరిరోజు కావడంతో ఆయన బస్సులో ప్రయాణించారు.అక్టోబర్ 1న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సమాచారం.

ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

-కమిషనర్ ఆర్.వి.కర్ణన్

ఆర్జీదారులతో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ , అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సంద ర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిరక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచ్ఓడిలు సమస్యల పరిష్కారానికి కృషి చేయా లన్నారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో 37 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 21, ఇంజనీ రింగ్ 7, ట్యాక్స్ సెక్షన్ 5, విజిలెన్స్, హెల్త్ అండ్ శానిటేషన్, యు.బి.డి, సిటిఓ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి.జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 55 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 28, శేరిలింగంపల్లి, సికింద్రాబాద్ జోన్‌లలో 9 చొప్పున, చార్మినార్ జోన్ లో 5, ఎల్బీనగర్ జోన్‌లో 4 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిష నర్లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, అలివేలు మంగతా యారు, విజిలె న్స్ డి.ఎస్.పి నర్సింహా రెడ్డి, హౌసింగ్ సి ఈ నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 12న" పల్స్ పోలియో"

-పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని

హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:
సంవత్సరాల చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తల్లి దండ్రుల బాధ్యత తీసు కుని, పల్స్ పోలియో చుక్కలను తప్పని సరిగా వేయించి, పోలియో నిర్మూ లనకు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కదిరవన్ పలని పేర్కొన్నరు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అక్టోబర్ 12వ తేదిన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టవల్సిన ఏర్పాట్ల పై మెడికల్, విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యుత్ , తదితర శాఖలకు సంబం ధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారితో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 12వ తేదిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖ అధికారులు సమన్వయంతో వ్య వహరించాలని అన్నారు. చిన్నారులకు తప్పని సరిగా పల్స్ పోలియో చుక్కల ను వేయించాలని తెలిపారు. 12వ తేదిన బూతుల వద్ద మిస్ అయిన పిల్ల ల కోసం 13, 14, 15 వ తేదీలలో 5600 బృందాలు ఇంటి ఇంటికి తిరిగి చుక్కలు వేస్తారని అయన పేర్కొన్నారు. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పల్స్ పోలియో బూతులు పనిచేస్తాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్, ఐయంఎ అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు భీమ్ రెడ్డి, వైద్యాధికారి మురారి,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, సిపిఓ డాక్టర్. సురేందర్, పి.డి. అశోక్ చక్రవర్తి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న, కోటాజి తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ముందస్తు ఏర్పాట్లు

-మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలి

-సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

,కర్బలా మైదానంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని , అధికారులు

బేగంపేట సెప్టెంబరు 29,ప్రభాతవార్త
సద్దుల బతుకమ్మకు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు సనత్న గర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కల్సి కర్బలా మైదానంలో ఈ నెల 30వ తేదీన జరగనున్న సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.బతుకమ్మకు వచ్చే మహిళలు ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చివరి రోజు కర్బలా మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ కు వేలాది మంది మహిళలు,యువతులు తరలి వస్తారని తెలిపా రు.ఇక్కడకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.సాయంత్రం గం 6ల నుంచి బతుకమ్మ పాటలతో ఈ ప్రాంతం మొత్తం కోలాహలంగా మారు తుందన్నారు.బతుకమ్మలను ఆడే ప్రాంతంలో ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేయాలని ,పరిసరాలలో ఎలాంటి డ్రైనేజీ లీకేజీలు లేకుండా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తాగునీటి బాటిల్స్ అందు బాటులో ఉండే విధంగా చూడాలని వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశిం చారు.అదే విధంగా బతుకమ్మ పూర్తయ్యే వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ కు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించా రు.ఎమ్మెల్యే వెంట డీసీ డాకు నాయక్,ఈఈ సుబ్రమణ్యం, వాటర్ వర్క్స్ జీఎం వినోద్ ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ,శానిటేషన్ డీఈ వెంకట్, హార్టికల్చర్ అధికారి సతీష్,మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్, అత్తెల్లి అరుణాగౌడ్,శ్రీనివాస్‌గౌడ్,గుర్రం పవన్‌కుమార్ గౌడ్,నాయకులు టి. శ్రీహరి,బాలరాజ్ యాదవ్,నాగులు,లక్ష్మీపతి,శేఖర్,ప్రమేక్ కోటేశ్వర్ గౌడ్, గణేష్,అబ్బాస్ ఉన్నారు.

మాంసం ప్రియులకు షాక్

-దసరా రోజు దుకాణాలు బంద్

హైదరాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జయంతి పుర స్కరించుకొని జీహెచ్ఎంసీ పరిధిలోని ఎద్దులు, గొర్రెలు, మేకల వధశాలలు, అలాగే రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలు అక్టోబర్ 2న (దసరా రోజు)మూ సివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశించింది.జీహెచ్ఎంసీ చట్టం-1955లోని విభా గం 533 (బి) ప్రకారం, 2025 సెప్టెంబర్ 24న జరిగిన జీహెచ్ఎంసీ స్టాం డింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించిన 172వ తీర్మానం ఆధారంగా ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాని కమిషనర్ తెలిపారు.ఈ ఆదేశాల అమలు కోసం సంబంధిత అధికారులందరూ,మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి గాంధీ జయంతి పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

బతుకమ్మను తీసుకువెళ్తుండగా అపశృతి.. ముగ్గురికి గాయాలు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త
కూకట్‌పల్లిలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో అపశృతి చోటు చేసుకుంది. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్‌లో గల మాధవరం కాలనీలో భారీ ఆకారంలో బతుకమ్మను ఏర్పాటు చేసి కూకట్‌పల్లికి తరలించే క్రమంలో హై టెన్షన్ వైర్లకు బతుకమ్మ తగిలింది. దీంతో ఒక్కసారిగా విద్యు త్ ఘాతం ఏర్పడడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అప్రమత్త మైన స్థానికులు వెంటనే ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

నగరంలో "ఇందిరమ్మ క్యాంటీన్ " ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

-రూ.5చొప్పున ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం

-7.30 నుంచి 9.30వరకు అల్పాహారం

-12నుంచి 2: 30వరకు భోజనం ఏర్పాట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:
గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో. ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈమేరకు సోమవారం హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఇందిరమ్మ క్యాంటీన్ లను మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్ లో ప్రారంభించారు.ఈ క్యాంటీ న్‌లలో లబ్ధిదారులకు సబ్సిడీతో అల్పాహారం రూ.5, భోజనం రూ.5 కు అం దించబడుతుంది. ఇందుకు జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 వెచ్చిస్తుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది.హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనం తోహైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది.ప్రారంభం అనంతరం మంత్రి, మేయర్, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వ యంగా అల్పాహారం వడ్డించారు.అలాగే పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో వారితో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరంమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతున్నా పేదలకు నాణ్యమైన ఆహారం తక్కువ ధరకు అందిస్తామని అన్నా రు.ఇందిరమ్మ స్ఫూర్తితో ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్,

ఆల్పాహారాన్ని వడ్డిస్తున్న మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మీ తదితరులు

వడ్డీలేని రుణాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందించే ప్రయోజనాల ను పొందేందుకు నగరంలోని ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యత్వం పొందాలన్నారు.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... పేదల కు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజన కరమన్నారు.గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్‌లు ప్రారంభించబోతున్నామనిమహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎంపీ అని ల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రాయదుర్గంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

గచ్చిబౌలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త
రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు మెట్రో రెండో దశ విస్తరణ పనులను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రద్దు చేయడంపై బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమ న్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేపట్టిన రెండో దశ విస్తరణ పనుల శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. రాయదుర్గం మైండ్‌స్పేస్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మెట్రో రెండో దశ విస్తరణలో భాగం గా రాయదుర్గం మైండ్‌స్పేస్ చైరస్తా నుంచి శంషాబాద్ విమానా శ్రయం వరకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. కాగా అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మార్గాన్ని రద్దు చేసి మరోమార్గం గుండా శంషాబాద్‌కు మెట్రో విస్తరణ కోసం సిద్ధమైంది. కాగా కెసిఆర్ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని కూల్చివేసి, దాన్ని స్థానంలో నిర్మాణ సంస్థలు నిర్మాణాలు చేపట్టేందుకు పనులు చేపట్టడంతో బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. బిఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో శిలా ఫలకం శుద్ధి, నిరసన ప్రదర్శనకు పిలుపునివ్వగా, ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి హాజరయ్యారు. సోమవారం మైండ్‌స్పేస్ చౌరస్తా వద్ద నిరసన తెలిసేందుకు ప్రయత్నించిన కార్తీక్‌రెడ్డి, కొమిరిశెట్టి సాయి బాబాలను పోలీసులు అరెస్టు చేశారు. వీరితో పాటు పలువురు నాయకులు,

బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి మాదాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి, నార్సింగి పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన మెట్రో రెండో దశ పనులను ప్రస్తు త కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం హేయమైన చర్య అన్నారు. నగరానికి తలమానికమైన ఐటి కారిడార్‌ను ఎయిర్ పోర్టుకు కలుపుతూ భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని చేపట్టిన ఈ ప్రాజెక్టును రద్దు చేయడం అనాలోచిత నిర్ణయ మని అన్నారు. శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని సైతం ధ్వంసం చేసి నిర్మాణాలు చేపడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి

జూబ్లీహిల్స్, సెప్టెంబరు 29, ప్రభాతవార్తః హంసాసనంపై ఆసీనురాలై, వీణ వాయిస్తూ తెలుపు రంగు దుస్తుల్లో మల్లెలు, కనకాంబర పూసోయగ అలంకరణలతో పెద్దమ్మతల్లి సోమవారం భక్తులకు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దమ్మతల్లిని సరస్వతి దేవి రూపంలో అలంకరించారు. విద్యాదేవి రూపంలో ఉన్న పెద్దమ్మతల్లిని దర్శించుకొ నేందుకు చాలా మంది కుటుంబ సభ్యులు తమ పిల్లలతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థా పక సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి సైతం నత కుటుంబ సభ్యులతో కలిసి ఈ పూజాకార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు సైతం అనేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 9.30 గంటలకు ఛండీ హోమం నిర్వహిస్తామని, అలాగే పెద్దమ్మతల్లిని దు ర్గాదేవి రూపంలో అలంకరించినున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు తెలిపారు.

సరస్వతి దేవి అలంకారంలో పెద్దమ్మతల్లి.

ముగిసిన బ్లాక్‌హాక్స్ వర్శిటీ వాలీబాల్ లీగ్

గెలుపొందిన విజేతలు

హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త: ప్రైమ్ హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ వర్శిటీ వాలీబాల్ లీగ్‌లో సిల్వర్ వోక్స్, డిపిఎస్ నాచారం జట్లు చాంపియన్లుగా నిలిచాయి. ఆరు వారాల పాటు సాగిన స్కూల్ లీగ్ సోమవారం యూసుఫ్‌గూడలోని ఇండోర్ స్టేడియంలో ఫైనల్స్‌తో ముగిసింది. బాలికల విభాగం ఫైనల్లో సిల్వర్ వోక్స్ 30తో చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై ఘన విజయం సాధించింది. బాలుర విభాగం ఫైనల్లో ది గాడియం స్కూల్‌పై 31తో డిపిఎస్ నాచారం గెలుపొందింది. ప్రొఫెషనల్ స్థాయి నైపుణ్యాలు ప్రదర్శించిన విజేతలను హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ యజమానికి అభిషేక్ రెడ్డి కంకణాల అభినందించారు.

కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అతిపెద్ద బతుకమ్మతో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలో గత తొమ్మిది రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటాపోటీగా కూకట్‌పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేసి పవిత్రంగా పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూడా కూకట్‌పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అతిపెద్ద బతకమ్మ పలువురుని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఇంటి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీసుకువెళ్లి కూకట్‌పల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర పెట్టి బతుకమ్మ చుట్టూ ఆటలు ఆడి పాటలు పాడి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తదనంతరం ఐడియల్ చెరువుకు నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు వ్యాపార వాణిజ్యవేతలు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటపై తనకు న్యాయం జరుగుతుంది

ఆశాభావం వ్యక్తం చేసిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: బతుకమ్మకుంట స్థలాన్ని తాను కబ్జా చేసినట్లు హైడ్రా తప్పుడు ఆరోపణలు చేస్తుందని, నా సొంత స్థలాన్ని హైడ్రానే కబ్జా చేసిందని అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆరోపించారు. నేను కబ్జా చేస్తే న్యాయస్థానాల్లో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. సోమవారం అంబర్ పేట చే నంబర్ లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం ఉంది కదా అని, దౌర్జన్యంగా నా స్థలంలో కుంటగా అభివృద్ధి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తన ఇంటి చుట్టూ పోలీసులను మోహరించి బతుకమ్మ కుంటను ప్రారంభించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనను రెచ్చగొట్టే విధంగా మాజీ ఎంపీ విహెచ్ సీఎం రేవంత్‌రెడ్డిని తన ఇంటి ముందు నుంచి ర్యాలీగా బతుకమ్మకుంట వద్దకు వెళ్లారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక అధికారిలా కాకుండా రాజకీయ నేతల మాట్లాడడం దారుణం అని పేర్కొన్నారు. తాను బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై పూలు చల్లినట్లు పరోక్షంగా నా పేరు ప్రస్తావించకుండా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. తాను విహెచ్, అతని అనుచరులపై అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఫిర్యాదు చేసిన తననే పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి ఇంటి చుట్టూ మొహరించారని పేర్కొన్నారు. అదేవిధంగా అంబర్‌పేట బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హైడ్రాను, ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచేత్తడం దారుణం అన్నారు. బతుకమ్మ కుంట విషయంలో తనకు న్యాయం జరుగుతుందని సుధాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

తిలక్‌వర్మ ఆటతీరును ప్రశంసించిన లోక్‌జనశక్తి పార్టీ నేతలు

భెల్ టౌన్‌షిప్‌లోని తిలక్‌వర్మ నివాసప్రాంతంలో కేక్‌కట్‌చేసిన స్థానికులు, లోక్‌జనశక్తి పార్టీ నాయకులు సురేందర్ తదితరులు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ఉత్కంఠభరితంగా సాగిన ఇండియా,పాక్ క్రికెట్ మ్యాచ్‌లో తిలక్‌వర్మ ఆటతీరుతో విజయం సాధించటం ఎంతో గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ లేబర్ సెల్,జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఆసియా కప్ సిరిస్‌లో పాకిస్తాన్, భారత్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరచి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన బిహెచ్ఈఎల్ నివాసి తిలక్‌వర్మ ఆటతీరుపై స్థానికులు ప్రశంసల జల్లును కురిపించారు. తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ లేబర్ సెల్,జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ కాంట్రాక్ట్ కార్మికుల మధ్యన కేక్ కటౌచేసి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. క్రికెటర్ తిలక్ వర్మ బిహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో నివాసం ఉం డి టౌన్‌షిప్ పాఠశాలలో చదువుకుని ఇక్కడ నుంచే క్రికెట్ ఆట నేర్చు కుని నేడు దేశజట్టులో కీలకంగా మారటం తమకు ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఆటలో తిల క్ వర్మ అత్యద్భుత ఆటతీరు విజయానికి చేరువ చేయటం గర్వంగా ఉందనా న్నారు. ఈ సందర్భంగా తిలక్‌వర్మ కుటుంబ సభ్యులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలను

గోల్నాక డివిజన్‌లో డీసీపీ ఆఫీస్ వద్ద ఉన్న నాగదేవత ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

బోయిన్‌పల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

ఏఎస్ రాజు నగర్ వద్ద దుర్గ మాత పూజలో పాల్గొన్న టిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

గుడిమల్కాపూర్ బాలాజీ నగర్ లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్.



గుడిమల్కాపూర్ జాఫర్ గూడ లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి యువ నాయకులు గంజి రఘునాథ్

బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ శ్రీ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ నరేంద్ర

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

గంధంగూడలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ తదితరుల దృశ్యం

బోరబండ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్.

అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

పాతబస్తీ పూలబండ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద క్రాంతి యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు బి.రమేష్ యాదవ్,ఆర్గనైజేషన్ ప్రతినిధులు

నందిముస్లాయిగూడలో జరిగిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్,ఎస్సిఆర్‌పి సోసైటి సభ్యులు

శ్రీ భూలక్ష్మీ దేవాలయంలో అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న బేగంపేట సీఐ సైదులు.

వాంబే కాలనీలో జరిగిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మైలారిదేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

నల్లకుంట అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న స్థానిక పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్

నగరంలో ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలు

ప్రజా సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంది

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ పథకాలను హామీలను వాగ్దానాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసుకుంటూ వస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన తరగతుల ప్రజల క్షేమం సంక్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నికల్లో 42 బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసిన సందర్భంగా కూకట్‌పల్లి పురపాలక సంస్థ కార్యాలయం వద్ద బండి రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను రాజీవ్ గాంధీ ఆలోచనలను సోనియమ్మ సూచనలను రాహుల్ గాంధీ మార్గదర్శకాలను ఆచరిస్తూ బిసి ప్రజలంతా ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపక్షాలు దాన్ని అమలుకు నోచుకోకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ పరంగా ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని మన రేవంత్ సర్కార్ ఇచ్చిన మాటకు

సీఎం రేవంత్‌రెడ్డి ప్లెక్సీ పాలాభిషేకం చేస్తున్న బండి రమేష్

కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, తూము సంతోష్, గోపిశెట్టి రాఘవేందర్, బాకీ, సలీం, మధు, నయీమ్, నరసింహ యాదవ్, తోటరాజు, చున్నుపాష, సచిన్, తోటరాజు, కల్పన, జోజమ్మ, సంధ్య, కర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఉన్నామా? నియంతృత్వంలో ఉన్నామా? : కార్తిక్‌రెడ్డి

నార్సింగి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యంలో ఉన్నామా? నియంతృత్వంలో ఉన్నామా? అని రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం గచ్చిబౌలిలోని మైండ్‌స్పేస్ వద్ద జరుపతలపెట్టిన బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు ఎక్కడికక్కడే అడ్డుకున్నారు. నాయకులందరిని అరెస్టు చేసి నార్సింగి, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి పోలీసు స్టేషన్లకు తలరించి, సొంత పూచికత్తుపై వదలి పెట్టారు. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ నిరసన తెలుపుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని, తెలంగాణలో ప్రభుత్వ పెద్దలు ఆ హక్కును కాలరాస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడం, ప్రజల పక్షాన పోరాటం చేయడం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేయడం ప్రతిపక్షాల పని అని, దీన్ని సర్కారు అణిచివేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. గచ్చిబౌలిలోని మైండ్‌స్పేస్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు శంఖస్థాపన చేస్తే దాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి, ఇంకా భవనాలే లేని, ప్రజలే లేని న్యూ సిటీలో మెట్రో రైలు పనులు చేస్తామని సీఎం ప్రకటించడం సిగ్గుచేటన్నారు.

పోలీసు స్టేషన్‌లోనే జైతెలంగాణ నినాదాలు చేస్తున్న నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

రాజేంద్రనగర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందే మెట్రో ప్రాజెక్టును ఆపివేయడం ఈ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం చేయడమేనని తెలిపారు. ప్రజలందరిని ఈ విషయంలో చైతన్యవంతులను చేసి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని కార్తిక్‌రెడ్డి స్పష్టం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగరాజు, నాయకులు అండెలక్ష్మణ్, ముక్తార్ పాషా, నరసింహా, మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, సాయిగణేష్, మైపాల్, సంతోష్, వీరేష్, కార్తిక్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ మ్యాచ్‌లకు రండి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, క్రీడామంత్రి శ్రీహరి, మాజీ మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త: ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) 4వ సీజన్ పోటీలు అక్టోబర్ 2 నుంచి గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో ఆతిథ్య హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ (హెచ్‌బిహెచ్) మ్యాచ్‌లకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ మంత్రి కేటీఆర్‌ను హెచ్‌బిహెచ్ యజమాని అభిషేక్ కంకణాల మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కిషన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కేటీఆర్‌ను సోమవారం వారి కార్యాలయాల్లో కలిసి బ్లాక్‌హాక్స్ గిఫ్ట్ బాక్స్‌తో పాటు ప్రత్యేకంగా రూపొందించిన జెర్సీలు, క్యాప్‌లను అభిషేక్ రెడ్డి బహూకరించారు. దసరా పండుగ రోజు జరిగే లీగ్ ఆరంభ మ్యాచ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్, కాలికట్ హీరోస్ తలపడనున్నాయి.

సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ : రాజేష్

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న రాజేష్

కొంపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ అని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాజేష్ అన్నారు. సోమవారం దసరా నవరాత్రి, బతకమ్మ ఉత్సవాలు రాజేష్ ఆధ్వరనయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్, లెనిన్ నగర్, మక్దూమ్ నగర్, ఇస్నాపూర్ ప్రజలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

సామాజిక వివక్షత పై పోరాడిన భాగ్యరెడ్డి వర్మ

-మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

చిక్కడపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: అంబేద్కర్ కన్నా ముందే దళితులపై జరుగుతున్న సామాజిక వివక్షత పై పోరాడిన భాగ్య రెడ్డి వర్మ బడుగు బలహీల వర్గాల ఆశా జ్యోతి అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా భాగ్య రెడ్డి వర్మ యాది లో సంస్కరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల నరసింహా రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన భాగయ్య తదుపరి కాలం లో రెడ్డి గా పేరు మార్పు చేసుకున్నారు అని చెప్పారు దళితులను ఏకత్రాటి పైకి తీసుకుని వచ్చేందుకు అది హిందూ గా గుర్తించాలనీ ఉద్యమించారు అని వివరించారు విద్య మాత్రమే దళితులను ఉన్నత స్థాయికి తీసుకు వెడుతుందనీ చాదర్ఘాట్ వద్ద అది హిందూ కేంద్రం నుంచి 26 ప్రాథమిక పాఠశాల లు ఆరంభించి దళిత పిల్లలను చదువు పై ఆసక్తి కల్పించారు అని నరసింహా రెడ్డి తెలిపారు సమాజం లో వున్న అంధ విశ్వాసాలు వ్యతిరేకం గా బాల్య వివాహాలు రద్దు పై పోరాటం వితంతువుల పునర్వివాహం ను ప్రచారం చేశారు అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ,సంఘ సేవకుడు నైషధం సత్యనారాయణ గాయని అన్నపూర్ణ పాల్గొన్నారు.

ప్రకృతితో మానవ బంధాలకు బతుకమ్మ వేడుకే నిదర్శనం : గోదావరి అంజిరెడ్డి

మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు భీమని విజయలక్ష్మి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ప్రకృతితో మానవ అనుబంధానికి బతుకమ్మ వేడుక ఓ ప్రతీకగా, నిదర్శనంగా నిలుస్తుందని బీజేపీ సంగారెడ్డిజిల్లా మహిళా మోర్చా అధ్యక్షులురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పకరిధిలోని సురభికాలనీలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ. పూలను పూజించే పండుగ బతుకమ్మ పర్వదినాన్ని తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకోవడం హర్షనీయమన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు,కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మహిళా మెర్చా నాయకురాళ్లు రాధామూర్తి, పద్మ,రేణుక,గాయత్రి,మహేశ్వరీ,కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

కొండల్‌రెడ్డికి సామాజిక సేవా యాక్టివ్ ఐకాన్ అవార్డు

అవార్డును అందుకున్న మదర్‌సేవాసమితి ఛైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త శేరిలింగంపల్లి మదర్‌సేవాసమితి ట్రస్ట్‌చైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి ఉత్తమ సామాజిక సేవ యాక్టివ్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో గత 15ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు,బ్యాగులు,క్రీడా సామాగ్రిని అందిస్తూ తన వితరణ చాటుకుంటున్నారు. సమాజాన్ని కలుషితం చేస్తున్న ప్లాస్టిక్‌ను నివారించే కార్యక్రమంలో భాగంగా గన్నీ బ్యాగులను 2016 నుంచి ప్రజలకు పంపిణీ చేస్తూ సేవ లందిస్తున్న నేపథ్యంలో తెలంగాణ గ్రీన్ సొసైటీ ద్వారా కొండల్‌రెడ్డి ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి తెలంగాణ గ్రీన్ సొసైటీ వారు ఉత్తమ సామాజిక సేవా యాక్టివ్ ఐకాన్ అవార్డును అందిచంటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు ఇతోధికంగా తమవంతు సేవ చేస్తానన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

నార్సింగి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మీరంపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పరమటి సతీష్, కోశాధికారిగా ఆకుల మహేష్, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, శ్రీనివాస్, అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా శ్రీకాంత్, శివకుమార్, సహాయ కోశాధికారులుగా ఉమేష్, జగన్, న్యాయ సలహాదారులుగా జగన్నాథం, ఆనందం, వెంకటేష్, చైర్మన్‌గా ఆంజనేయులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అనైక్యత కారణంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో చాలా వెనుబడి ఉన్నారన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి, ఐక్యతకు నూతన కమిటీ రేయింబవళ్లూ కష్టపడుతుందన్నారు. పేద మున్నూరు కాపు బిడ్డలకు ఉన్నత చదువులు చదించేందుకు ఆర్థికంగా స్థిరపడ్డ మున్నూరు కాపులు చేయూతనిచ్చేలా కృషి చేస్తామన్నారు. బండ్లగూడ కార్పోరేషన్‌లో ఉన్న ప్రతీ మున్నూరు కాపు కులస్థుడి గడపకు వెళ్తామని, అందరిని చైతన్యం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ పేద మున్నూరు కాపులకు వర్తింపచేస్తామని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ బాధ్యతను నాకు అప్పగించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలుపున్నానని పేర్కొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు

ఎర్రగడ్డ ఓవైసీ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్.

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా మాగంటి గోపినాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ఓవైసి గ్రౌండ్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎర్రగడ్డ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు,లక్ష్మారెడ్డితో పాటు మాగంటి సునీతా గోపినాథ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మను ఆడారు. అనంతరం మహిళలకు బహుమతులను చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ, షరీఫ్ ఖురేషి, జావేద్, సయ్యద్ రసూల్, సర్దార్, బాలు, పోతురాజు నర్సింగరావు, శ్రీకాంత్, కళ్యాణి, ఉష, ప్రవీణ, సైదమ్మ, యాదమ్మ, సుజాత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా భక్తిశక్తి కూచిపూడి నృత్యరూపకం

రవీంద్రభారతి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : చెడుపై మహావిజయమే శ్రీదుర్గా నవరాత్రోత్సవాలని భక్తిశక్తి కూచిపూడి పేరున నృత్యరూపక శైలిలో నాట్యగురు వీణామూర్తి విజయ్ శిష్యబృందం ప్రదర్శించి ఆకట్టుకుంది. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేటి నుండ

ఆధ్యాత్మికతో పాటు పార్టీని బలోపేతం చేయాలి : బండారు దత్తాత్రేయ

కుమ్మరిగూడలో పూజలు చేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ఆధ్యాత్మికత కార్యక్రమాలతో పాటు బిజెపిని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు చురుగ్గా పనిచేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. సోమవారం మారేడ్‌పల్లిలో నిర్వహించిన రాష్ట్రీయ స్వయం సేవక్, ఆయుధ పూజా, దసరా ఉత్సవాలు, అలయ్,బలయ్ కార్యక్రమాలపై మోండా కార్పోరేటర్ కొంతం దీపిక, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అదే విధంగా కుమ్మరిగూడ, రెజిమెంటల్ బజార్ మండపాల్లో నిర్వహించిన భజన,బతుకమ్మ వేడుకల్లో దీపిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బొగ్గారపును సత్కరించిన రమేశ్

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ను సన్మానిస్తున్న చొల్లేటి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్‌లో సోమవారం నిర్వహించిన దుర్గామాత వేడుకలకు స్వర్ణమాల జ్యూవెల్లరీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తను వాసవి సేవా సంఘం నేత కొడిత్యాల లక్ష్మణ్ రావులను మారేడ్‌పల్లి శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్ శాలువకప్పి ఘనంగా సత్కరించారు.

సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన దుర్గ అమ్మవారు

హోమంలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

విజయదశమి మహోత్సవంలో భాగంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అమ్మవారి రూపంలో శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం నిజాంపేట్‌లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మ, కొలన్ యాదిరెడ్డిలు అద్భుతమైనటువంటి శ్రీ సరస్వతి దేవి పాసుపతం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సకల విద్యప్రాప్తి, అన్నింటా జయము, రాజకీయ అధికారప్రాప్తి, జ్ఞానము కలుగునని అన్నారు. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి అంగరంగ వైభవంగా జరుగుచున్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి, బొర్రా అశోక్, కడియాల ఇందిరా, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సురేష్ యాదవ్, రాము, విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు భారీగా పాల్గొన్నారు

సంస్కృతీ మణిమాలిక బతుకమ్మ : విసి ఆచార్య నిత్యానందరావు

బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

నిజాంపేట్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రజల మనుసులను పూలసుగంధాలతో కలిపి తెలంగాణ సంస్కృతీ మణిమాలికగా బతుకమ్మ సంప్రదాయ పండగగా రాణిస్తుందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వి.నిత్యానందరావు ఆనందాన్ని వ్యక్తం చేసారు. తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి ప్రధాన ప్రాంగణంలో సోమవారం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు బతుకమ్మ పండుగను ప్రారంభిస్తూ పూలతో నిండిన బతుకమ్మను భక్తితో ఆరాధిస్తే జీవితంలో కొత్త ఆశలు, సంతోషాలు, విజయాలతో నిండుకుంటుందనే విశ్వాసానికి నిదర్శనమే బతుకమ్మ పండుగ అని అభివర్ణించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ పూల పరిమళాల్ని వెదజల్లే బతుకమ్మ తెలంగాణ పల్లెల్లో భక్తిగీతాల సవ్వడితో, మహిళల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అందంగా బతుకమ్మలను అలకరించి విశ్వవిద్యాలయం విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు ఆడిపాడి ఆనందంగా ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లలితకళ పీఠం పీఠాధిపతి డా.బి.రాధ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డా.బి.హెచ్.పద్మప్రియ, నృత్య శాఖాధిపతి డా.రత్నశ్రీ, ఆర్థికాధికారి సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి ఎం.వి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బిజెపి బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి : గణేష్ కుండే

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండెను సన్మానిస్తున్న లంగర్ హౌస్ బిజెపి నాయకులు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే పిలుపునిచ్చారు. పార్టీ బలంగా ఉంటేనే ఎన్నికల్లో గెలుపొందుతామన్నారు. బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షునిగా గణేష్ కుండే నియమితులైన సందర్భంగా బిజెపి, బి జె వై ఎం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు దొమ్మటి శ్రీకాంత్ రావు, జొన్నాడ నితీష్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆయనకు షాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ కుండే మాట్లాడుతూ... దేశంలో అత్యధికంగా సభ్యత్వాలు కలిగిన పార్టీ బిజెపి అన్నారు. దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవడంతోపాటు దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రధాని మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీకి బలమైన వెన్నుముక యువతనే అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రరావు, ఉదయ్ కుమార్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, అర్పన్ కాంత నాయకులు జెన్న సుధాకర్, నరేందర్, ఆకాష్ సింగ్, శ్రీకాంత్ యాదవ్, అనిల్, సంతోష్, వరాల భాస్కర్, నితిన్, శ్రీనాథ్ లు ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మతో వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబం

జీడిమెట్లలోని జోనల్ కార్యాలయంలో మేనేజర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది.

నాగోల్‌లోని తట్టిఅన్నారం హనుమాన్‌నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాలనీ మహిళలు

సిటి సివిల్ కోర్టులో తెలంగాణ జుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

ఖైరతాబాద్ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని సాగర్‌సొసైటీ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కిషన్‌రెడ్డి

నాచారం డివిజన్‌లో బతుకమ్మ ఆడుతున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవరాత్రుల సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు

సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: సరస్వతీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చిన బల్కంపేట ఎల్లమ్మ, వివిధ రకాల పెన్నులు, పుస్తకాలతో అలంకరణ, నవరత్రుల సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు తదితరులు

తులసీ నగర్‌లో . . .

దేవీ నవరాత్రుల సందర్భంగా స్థానిక మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్ నగర్ డివిజన్‌లోని తులసీ నగర్‌లో కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తలసానిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, నామన శేషుకుమారి, ఆలయ ప్రతినిధులు ధన్‌రాజ్, అంజనేయులు యాదవ్, రాంమోహన్ చారి, బి.మల్లయ్య, సురేశ్ శర్మ, బస్తీ వాసులు బి.రమేశ్,అర్జున్,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేటలో .. .

తెలంగాణ సాంస్కృతికి ప్రతీకా బతుకమ్మ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం రాత్రి బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు బాసా లక్ష్మి, నాగలక్ష్మి, శ్రీలక్ష్మి, దుర్గ, శ్రీరంజని, అరుణ, డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావ్, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పూజలు

బేగంపేట సెప్టెంబరు 29,ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీసరస్వతీదేవీ అలంకారంలో ఉన్న అమ్మ వారితో పాటు శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దంపతులకు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆహ్వానం పలికి పూజలు నిర్వహింపజేసారు.పూజలలో పాల్గొన్న వారికి ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్.మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్‌గౌడ్, రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ దంపతులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.పూజల అనంతరం మంత్రి దంపతులకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వెంట మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక,మహంకాళీ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ ,బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలి : గాంధీనాయక్

ధర్నాలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఉద్యమ కమిటీ నాయకులు

ముషీరాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో సెక్షన్ 21(3), 1995 చట్టంను దర్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి గాంధీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాను నియంత్రించాలని 1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇద్దరు పిల్లలకు మించి పిల్లలకు జన్మనిచ్చిన వారికి గ్రామీణ ప్రాంత స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా పేర్కొంటూ చట్టం చేశారని గుర్తు చేశారు. కానీ నేటి కాలంలో యువత తగ్గిపోయి, జన ఉత్పాదకత ఉండక పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రహించి, 2024, నవంబర్ 18న చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందని తెలిపారు. మన తెలంగాణలో 1995 చట్టం రద్దు కాకపోవటంతో ఇద్దరు పిల్లలకు మించి జన్మనిచ్చిన తల్లి తండ్రులు గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు శాశ్వతంగా దూరం కావల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేయటం వల్ల ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 1995జీవోను రద్దు చేసి, ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్న వారికి కూడా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈధర్నా కార్యక్రమంలో నాయకులు కవుడె మహేందర్, గోపాల్‌నాయక్, ఇట్టడి లింగారెడ్డి, మచ్చర్ల రవికిరణ్, గంగోళి శ్రీనివాస్‌గౌడ్, మిండి శ్రీకాంత్, మచ్చ రాజు, తదితరులు పాల్గొన్నారు.

గాయనీ రాధారాణికి 'వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు

ప్రముఖ గాయనీ రాధారాణికి 'వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు' ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: ప్రముఖ గాయనీ రాధారాణికి వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 'వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు' ప్రదానోత్సవ సభ ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు హాజరై ఈ పురస్కారాన్ని అందించి గౌరవించారు. కార్యక్రమాన్ని అంతర్జాతీయ గాయనీ నేమాని లలిత వ్యాఖ్యాత్రిగా వ్యవహరించగా మరో గాయనీ మధురవీణ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా నిర్వరామ 51 గీతాల స్వరనీరాజనం కార్యక్రమం రాధారాణి స్వరసారధ్యంలో ప్రముఖ గాయకుడు వైఎస్. రామకృష్ణతో కలిసి అద్భుతంగా పాటలను పాడారు.

ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం : ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త: ఎన్నికల ప్రక్రియలో పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్‌లుగా సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, వారు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గానికి సంబంధించిన సెక్టార్ అధికారుల సన్నాహక శిక్షణ కార్యక్రమం సోమవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో 47 మంది సెక్టార్ అధికారులకు గానూ 35 మంది హాజరయ్యారు. 38 మంది సెక్టార్ పోలీస్ అధికారులకు గానూ 35 మంది హాజరయ్యారు. వీరికీ రిటర్నింగ్ అధికారి సాయిరాం విధులు, బాధ్యతల పై అవగాహన కలిగించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, సరైన విద్యుత్ ఏర్పాట్లు తప్పని సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల ఘటనల ఆధారంగా స్థానిక తహసీల్దార్‌లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌ల సహకారంతో వల్నరబుల్ మ్యాపింగ్ చేసుకో వాలన్నారు. ఈ నెల 30 వ తేదీన ప్రచురితమయ్యే ఓటర్ల తుది జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించేలా చూడాలన్నారు. శిక్షణ కార్యక్రమంకు గైర్హాజరైన 12 మంది సెక్టార్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు.

గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన ఎస్ఐని సన్మానించిన జాయింట్ సిపి జోయల్ డేవిస్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

పట్టుదల కృషి ఉంటే ఎంతటి కఠినమైన గమ్యాన్ని చేరుకోవచ్చునని నగర ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ అన్నారు. కుల్సుంపుర ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న సాయి శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో ఆయనకు జిహెచ్ఎంసి గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్ గా నియమితులైనారు. ఈ క్రమంలో సోమవారం ట్రాఫిక్ ఉన్నతాధికారులు సిబ్బంది శ్రీనివాస్ యాదవ్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న నగర ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ సాయి శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఆయన తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి మాట్లాడారు... ఎంతో పట్టుదలతో పాటు అందుకు తగిన కఠోర శ్రమ ఉంటే గాని పోలీసు ఉద్యోగం సాధించగలమని, అంతకు మరింత కృషితో పోలీస్ శాఖలో ఎస్ఐగా ఉద్యోగం సాధించిన సాయి

టి పి ఎస్ పి గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన సాయి శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించిన ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్.

శ్రీనివాస్ యాదవ్ అంతటితో ఆగకుండా మరింతగా ఎదగాలని ఆకాంక్షతో బాగా కష్టపడి గ్రూప్ 1 లో ఉద్యోగం సాధించడం గొప్ప విషయం అన్నారు. సాయి శ్రీనివాస్ యాదవ్ తండ్రి రాజు యాదవ్ కూడా పోలీస్ శాఖలో ఏ ఎస్ ఐ గా విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజ, సౌత్ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి, కుల్సుంపుర ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించాలి: సిఐటియు

అడ్డగుట్టలో ర్యాలీ నిర్వహిస్తుననన సిఐటీయు నేతలు అజయ్ బాబు, మధు, క్రిష్ణ,వెంకటస్వామి తదితరులు

అడ్డగుట్ట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: భవన నిర్మాణ,రైల్వే, మున్సిపల్,ఆటో, అంగన్‌వాడి,ఆశా వర్కర్లు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని సిఐటీయు నగర కార్యదర్శి ఎం.దశరత, సిఐటీయు సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ ఎం.అజయ్ బాబులు పిలుపునిచ్చారు. సోమవారం అడ్డగుట్టలో నిర్వహించిన సిఐటీయు మహా సభలను వారు ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికులకు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను ప్రభుత్వం జారీ చేయాలని డిమాండ్ చేశారు. అనుకోకుండా ప్రమాదాలు జరిగితే వారిని వెంటనే ఆదుకోవాలని సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న అంగన్‌వాడి, ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికి కనీ వేతనం రూ.25 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మధు, క్రిష్ణ,వెంకటస్వామి, ఎల్లయ్య, మాణిక్యం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవలో ఆర్ఎస్ఎస్‌ది ప్రత్యేక స్థానం : ప్రేమ్ కుమార్

కార్వాన్ గంగపుత్ర భవన్ లో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న స్వయం సేవకులు.

మెహిదీపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

దేశ సేవలో రాష్ట్రీయ స్వయంసేవక్ ది ప్రత్యేక స్థానమని ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ పూల్ దండికర్ ప్రేమ్ కుమార్ అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ దేశ సేవలో నిరంతరం సేవలందిస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ ను ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కార్వాన్ సబ్జమండి గంగపుత్ర భవన్‌లో సోమవారం గోల్కొండ బాగ్ కార్వాన్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పూల్ దండికర్ ప్రేమ్ కుమార్, వక్తగా మలిపెద్ది శంకర్ లు హాజరై మాట్లాడారు... రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని 1925 లో డాక్టర్ కేశవరావు బలిరాం ఎద్గేవర్ విజయదశమిని పురస్కరించుకొని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ సమరతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నం కావడం గర్వంగా ఉంద న్నారు. కార్యక్రమంలో గోల్కొండ బాగ్ మానవీయ నగర సంచాలక్ చాట్ల వజ్ర లింగం, స్వయం సేవకులు గుడబోయిన శివరత్నం, బంగ్లా నర్సింగ్ రావు, మామిడి మల్లేష్, కట్ట నర్సింగ్ రావు, గాండ్ల నిరంజన్ బాబులతో పాటు 500 మంది స్వయంసేవకులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

వర్షం పడితే నగర పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ఆలోచన చేయాలి

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: వర్షం పడితే నగరంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ప్రభుత్వం ఆలోచన చేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ నగరం ప్రధానంగా మూసీ పరీవాహక ప్రాంతం అతలాకుతలమై, సామాన్యులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ప్రజలను ఆదుకోవల్సిన ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త దుకాణం తెరిచిందని విమర్శించారు. హైడ్రా అంటూ గొప్పలు చెప్పి, పేదల ఇళ్లను కూల్చటానికి మాత్రం ఉపయోగిస్తున్నారు తప్ప, హైడ్రాతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, భారీ వర్షాలతో నిరాశ్రయులైన ప్రజలకు పునరావాసం కల్పించి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో స్థల ఆక్రమణకుయత్నం..ముగ్గురిపై కేసు నమోదు

బంజారాహిల్స్, సెప్టెంబరు 29, ప్రభాతవార్తః

బంజారాహిల్స్‌లో స్థల ఆక్రమణకు యత్నించిన ముగ్గురిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 3లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసం పక్కన ఉన్న దాదాపు 723 గజాల ఖరీదైన స్థలాన్ని పాతబస్తీకి చెందిన ముగ్గురు వ్యక్తులు నకిలీ పత్రాలతో కబ్జాచేసేందుకు యత్నించారు. స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ బెదిరిస్తున్నారని స్థల యజమాని అస్లం బిన్ మమ్మద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థలంపై కరెంటు కనెక్షన్, నీటి బిల్లు, ఆస్తిపన్ను చెల్లిస్తున్నామని, గదులు ఉండటంతోపాటు డ్రైవర్, వాచ్‌మెన్ ఉన్నారని పేర్కొన్నారు. నిర్మాణాల కోసం జీహెచ్ఎంసీ అనుమతులు తీసుకున్నారు. కొద్ది రోజులుగా పూరానాహవేలికి చెందిన అల్తాఫ్ అబిదీ, షానవాజ్, షేరియార్ తదితరులు

దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులు

హుడా కాంప్లెక్స్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: సరూర్‌నగర్ డివిజన్ పంజాల అనిల్ కుమార్ కాలనీలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సరస్వతి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో 8వ రోజు సరస్వతి దేవిని పూజించడం విశేష ఫలితాలు ఇస్తాయని వేదపండితులు చిన్నారులకు అక్షర అభ్యాసం చేపించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నామని, నవరాత్రుల సందర్భంలో ప్రతిరోజు శత చండీ హోమం అన్నదానం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇంటూరి విద్యా రెడ్డి,అంకి రెడ్డి, శ్రీలక్ష్మి, పద్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి...

మారుతి కాలనీ ప్రమాణ స్వీకారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,అధ్యక్షులు సామల బిక్షపతి

కుషాయిగూడ, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త. చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్యామల బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ లా సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి చేస్తానని కాలనీ అధ్యక్షులు శ్యామల బిక్షపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిక్షపతి , ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కోశాధికారి తాళ్ళ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు సుధన్ రెడ్డి, కాలనీ ముఖ్య సలహాదారులు నారా మోహన్ రావు, మహేందర్ , మురళి , శ్రీకాంత్ రెడ్డి, అరవింద్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తికి నిదర్శనం బతుకమ్మ ఉత్సవాలు

దిల్ షుక్ నగర్ ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు

మలక్ పేట ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మహిళా శక్తి నిదర్శనం బతుకమ్మ ఉత్సవాలని ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాల సెక్రటరీ సీత రామ్ రెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయక దుస్తులు ధరించి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను సుందరంగా తీర్చిదిద్ది భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

- మహిళా కమిషన్ కార్యదర్శి పద్మ రమణ

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న మహిళా కమిషన్ కార్యదర్శి పద్మా రమణా తదితరులు

మలక్ పేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మహిళా కమిషన్ కార్యదర్శి పద్మా రమణ పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ అనిబిసెంట్ మహిళ కళాశాలలో నిర్వహించిన సైబర్ భద్రత, సామాజిక మాధ్యమాల వినియోగం, శారీరక, మానసిక ఆరోగ్యం, స్వయం రక్షణ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ఆదేశాల మేరకు నగరంలోని పలు కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్యామసుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లి, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ముఖద్వారం ప్రారంభం

వనస్థలిపురం. సెప్టెంబర్.29.ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణదేవరాయనగర్ లో కీర్తిశేషులు కటికరెడ్డి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు బి.ఆర్.ఎస్.పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ముఖద్వారాన్ని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర రావు,ఉపాధ్యక్షులు కృష్ణారావు, సత్యనారాయణ రెడ్డి, కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, కో.కన్వీనర్ బొమ్మ రఘురాం నేత, కాలనీ అధ్యక్షుడు టి. అమరెందర్ రెడ్డి,శ్రీధర్ రావు,వెంకటరమణ, పాపారావు, నారాయణ,పాల్గొన్నారు.

తెలంగాణ పేరును, చారిత్రక తెలుంగాణగా మార్చాలి : నిర్మలానంద స్వామి

కుషాయిగూడ, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పేరును చరిత్రలో గల ప్రాచీన తెలంగాణగా మార్చాలని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పరంపర, చిన్మయ విలక్షణ టేకి వెంకటాచార్యుల శిష్యులు నిర్మలానంద అతీత సద్గురు మైల పల్లి రాజారావు స్వామి కోరారు. ఈసీఐఎల్ కమలానగర్ లో గల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయుల ప్రతాపరుద్రుడు కాలంలో ప్రాచీన చరిత్ర గల తెలుగును గానం చేసే తెలుగు రాష్ట్రానికి "తెలుంగాణ "అనే పేరు ఉండేదని , నిజాముల పరిపాలన మూలంగా ఉర్దూ భాష మిళితమైన కారణంగాఖి తెలంగాణఖి గా పిలువబడుతూ వచ్చిందని అట్టి భాషా తప్పిదాన్ని సర్దుబాటు చేసి ప్రాచీన కాలం నుండి తెలుగును గానం చేసే తెలుగు ప్రజల రాష్ట్రమైన "తెలుంగాణ" ప్రాచీన చరిత్ర తో వచ్చిన పేరును ప్రభుత్వాలు చొరవ తీసుకొని మార్చి తెలుగును గానం చేసే ప్రజల నమ్మకాన్ని కాపాడే విధంగా తిరిగి తెలంగాణ రాష్ట్రానికి "తెలుంగానా" అనే అప్పటి నిజమైన సంస్థానం పేరును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సృష్టిలోని 84 లక్షల జీవులలో అత్యంత ఉత్తమమైన జన్మ మానవ జన్మ ఒకటేనని అట్టి మానవ జన్మను సార్థకం చేసుకునే క్రమంలో ధర్మాన్ని కాపాడుతూ ధర్మబద్ధంగా జీవితాన్ని నడిపించాలని కోరారు. మానవ జన్మలో అత్యంత ముఖ్యమైన ధర్మ రక్షణ కోసం జీవించి ధర్మాన్ని కాపాడితే కట్టి ధర్మము మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. కాలజ్ఞానాన్ని బోధించిన శ్రీమత్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ప్రతి ఒక్కటి జరుగుతుందన్నారు. సృష్టిలో జరిగే ప్రతి విషయాలను ముందుగానే కాలజ్ఞానంతో బోధించిన బ్రహ్మంగారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బ్రహ్మంగారి పరంపరగా బోధలను ప్రచారం చేయడంతో పాటు ధర్మాన్ని సైతం ప్రచారం చేసే క్రమంలో తమ గురువు ఆశీస్సులతో ముందుకు సాగుతామన్నారు. వాణి రామ్మోహన్ శిష్య బృందం నిర్మలానంద స్వామిని సత్కరించారు.

రాష్ట్ర సదర్ ఉత్సవ కమిటి రాష్ట్ర అధ్యక్షుడిగా మైల్‌కోల్ మహేందర్

సమావేశంలో మాట్లాడుతున్న సదర్ ఉత్సవ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్

సైదాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ కమిటి రాష్ట్ర అధ్యక్షుడిగా మైల్‌కోల్ మహేందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎడ్ల హరిబాబు యాదవ్, చిట్టబోయిన లడ్డు యాదవ్, చింతల సురేందర్ యాదవ్, కన్నె రమేష్ యాదవ్, ఎస్.శాంతన్న యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా నేతుల శ్రీశైలం యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, జక్కుల రవీందర్ యాదవ్, నాగ సీతారాములు యాదవ్, కోశాధికారిగా సలంద్రి లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శులుగా సర్వబాబు యాదవ్, అక్కెం నర్సింగ్ యాదవ్, గుడిగె శ్రీనివాస్ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, చిపిరి రవి యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా పసుపుల శైలేందర్ యాదవ్, సీమల మహేష్ యాదవ్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, మల్లెత్తుల నరేష్ యాదవ్, పసుపుల పర్వతాలు యాదవ్, కార్యనిర్వాహక సభ్యులుగా వొంగురు సత్యనారాయణ యాదవ్, సందబోయిన రవి కుమార్ యాదవ్, తోట శ్రీనివాస్ యాదవ్, భావని మురళి కృష్ణ యాదవ్‌లు ఎన్నికయ్యారు.

రూ.10 కోట్లు విడుదల చేయాలి..

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, సదర్ ఉత్సవ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదర్ ఉత్సవాల నిర్వాహణకు ప్రభుత్వం వెంటనే రూ.10 కోట్లు విడుదల చేయాలని, సదర్ ఉత్సవ వేదికల ఏర్పాటుకు ఒక్కో దానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని, ఊరేగింపులకు రూ.3లక్షల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సదర్ ఉత్సవాల నిర్వాహణకు ప్రభుత్వమే విధి విధానాలు రూపొందించాలని, సదర్ నిర్వహించే కమిటి సభ్యులతో ప్రభుత్వం సమావేశం నిర్వహించాలని వారు కోరారు.

దుర్గా రాజ రాజేశ్వరి త్రిశక్తి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మందడి విజయసింహారెడ్డి, జూకంటి యాదగిరి, బద్దం సురేందర్ రెడ్డి తదితరులు

మలక్ పేట ,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మూసారాంబాగ్ శ్రీ దుర్గా రాజ రాజేశ్వరి త్రిశక్తి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. మందడి విజయసింహారెడ్డి, మందడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ అధ్యక్షులు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వరరావు, కోశాధికారి ఆకుల విష్ణువర్ధన్ యాదవ్, సహాయక కోశాధికారి కాసుల జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మావురపు నరసింహ తదితరులు మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 30వ తేదీ మంగళవారం సాయంత్రం 7 గంటలకు సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయదశమి పండుగను పురస్కరించుకొని సాయంత్రం 7 గంటలకు జమ్మి పూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిమెల చంద్రారెడ్డి, పి. శ్రీనివాస్ యాదవ్, బద్దం జంగారెడ్డి, కాసుల కృష్ణ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలం రవీందర్ యాదవ్,ఎలిమెల మహిపాల్ రెడ్డి,విశాల్, ఆకుల ధర్మరాజు యాదవ్, నాయకులు బద్దం సురేందర్ రెడ్డి, దిల్ షుక్ నగర్ మారుతి మందిర్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, గౌని చంద్రయ్య, ప్రధాన అర్చకులు దేశపతి నాగరాజు శర్మ, సహాయక అర్చకులు కిషన్ రావు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

శాంతి యూత్ క్లబ్ శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ పన్నాల

నాచారం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాల్లాపూర్ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో శాంతి యూత్ క్లబ్ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

డిసిపి ప్రవీణ్ కుమార్‌ను సన్మానించిన కార్పొరేటర్

సైదాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: బదిలీ అయి వెళ్తున్న ఎల్‌బినగర్ డిసిపి ప్రవీణ్ కుమార్‌ను లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. డిసిపి ప్రవీణ్ కుమార్ అవినీతి నిరోధక శాఖ జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం విదితమే. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్‌రావు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మహా సరస్వతి దేవి అలంకారంలో విజయ దుర్గామాత

సైదాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని మాతా మైదానంలో కొలువుదీరిన శ్రీ విజయ దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం శ్రీ మహా సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

వైభవంగా గుజరాతీ మార్వాడీ సమాజ్ దాండియా నృత్యాలు

రామంతాపూర్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : రామంతాపూర్ పూనమ్ భవన్ ఫంక్షన్ హాల్ శ్రీ గుజరాతీ మార్వాడీ సమాజ్ 35వ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహకులు మనీష్ సుగంధి, ప్రియాంక సుగంధి ఆధ్వర్యంలో దాండియా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నేతలు సూరం శంకర్ నందు, వంపిత సేను, యాపిల్ శీను, వామిషి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజరాతీ మహిళలు ఆనందోత్సవాలతో నృత్యాలు చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గుజరాతీ సమాజ్ భక్తులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అధికారులుగా నియమితులైన మీర్‌పేట్ వార్డు ఆఫీసర్లకు సన్మానం

గ్రూప్-2 అధికారులుగా నియమితులైన మహేందర్, చంద్రకిరణ్‌లను అభినందిస్తున్న కమీషనర్ నాగమణి: చిత్రంలో అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్‌రెడ్డి ఉన్నారు.

సరూర్‌నగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో వార్డు ఆఫీసర్లుగా పని చేస్తూ గ్రూప్-2 పరీక్షల్లో ప్రతిభ కనబరచి మండల పంచాయతీ (విస్తరణ అధికారి)గా మల్టీ జోన్-1కు నియమితులైన గూగులోతు మహేందర్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన కొమ్ము చంద్ర కిరణ్‌లను సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ నాగమణి, అసిస్టెంట్ కమీషనర్ సంరెడ్డి నాగేందర్‌రెడ్డి, పలువురు ఉద్యోగులు, సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

దుర్గమ్మకు కాంగ్రెస్ నేతల పూజలు

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆహ్వానం మేరకు దేవీనవరాత్రి ఉత్సవాలలో భాగంగా జైకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండి మధు, బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య, లింగస్వామి, సాయికుమార్, శ్యాంసుందర్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, శ్రీమన్నా, అన్నపూర్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాజప్ప నగర్ లో కాలనీ అధ్యక్షుడు దీపావళి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. (ప్రభాతవార్త.. వనస్థలిపురం.).

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి

కార్పొరేటర్ లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు.

వనస్థలిపురం సెప్టెంబర్.29,ప్రభాతవార్త బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు సచివాలయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, శ్రీధర్ మరియు కాలనీ ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంత రావు, ఆంజనేయులు,గోపాల్ రెడ్డి,శ్రీధర్,హరీష్,హరగోపాల్,విజయ్ ఫణి, సుధీర్ కుమార్ మరియు పార్టీ సీనియర్ నాయకులు శరత్ కుమార్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ ఉన్నారు.

ముసారాంబాగ్‌లో నూతన ధోబి ఘాట్ నిర్మాణం : ఎమ్మెల్యే

మూసి వరద నీటి ప్రవాహంతో దెబ్బతిన్న ముసారాంబాగ్ ధోబి ఘాట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల,చిత్రంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మావురపు నరసింహా తదితరులు

మలక్ పేట ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మూసి వరద నీటి ప్రవాహంతో మూసారంబాగ్ లోని ధోబి ఘాట్ దెబ్బతిని కొట్టుకుపోవడంతో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహా ఆధ్వర్యంలో మలక్ పేట్ ఎమ్మెల్యే బలాలని కలిసి ధోబి ఘాట్ కొట్టుకుపోయిన విషయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బలాల వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం ముసారాంబాగ్ లోని ధోబిఘాట్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ వరద నీటి ప్రవాహంతో దెబ్బతిని కొట్టుకుపోయిన ధోబి ఘాట్ ప్రాంతంలో నూతన ధోబిఘాట్ నిర్మాణం పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో నూతన ధోబి ఘాట్ ను నిర్మిస్తామని ఎమ్మెల్యే బలాల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మావురపు నరసింహ, కార్యదర్శి చుక్కన్న, ముసారాంబాగ్ కోశాధికారి శంకర్, సలహాదారులు మావురపు కృష్ణ, నాయకులు శేఖర్, మధు,కిషన్,రవి, బాలకృష్ణ, ఎస్ . నరసింహ,యాది పాల్గొన్నారు

గ్రూప్-1 ఆఫీసర్లయిన అనూషారెడ్డి, కళ్యాణ్‌గౌడ్‌లకు ఘన సన్మానం

గ్రూప్-1 ఆఫీసర్లుగా నియామకమైన అనూషారెడ్డి, కళ్యాణ్‌గౌడ్‌లను సన్మానించి జ్ఞాపికలను అందజేసిన బడంగ్‌పేట్ కమిషనర్ సరస్వతి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తూ గ్రూప్-1 పరీక్షల్లో జయకేతనం ఎగురవేసి డిప్యూటీ కలెక్టర్ గా, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా నియామకమైన అనూషారెడ్డి, కళ్యాణ్‌గౌడ్‌లను సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అనూషారెడ్డి గ్రూప్-1లో ఏడవ ర్యాంకు సాధించి సూర్యాపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా నియామకయ్యారు. అదే విధంగా జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కళ్యాణ్‌గౌడ్ కూడా మెరుగైన ర్యాంకు సాధించి హైదరాబాద్‌లో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా నియామకమయ్యారు. ఈ నేపథ్యంలో వారికి సోమవారం కార్పొరేషన్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

ఆర్ఎన్ఆర్ కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని వినతి

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న రామిడి శ్రీనివాస్‌రెడ్డి: చిత్రంలో గడ్డిఅన్నారం మార్కెట్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆర్ఎన్ఆర్ కాలనీకి సిసి రోడ్డు మంజూరు చేసి నిర్మించాలని స్థానిక కాలనీ సంక్షేమ సంఘం కమీషనర్‌ను కోరింది. ఈ మేరకు సోమవారం గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సంక్షేమ సంఘం, కాలనీవాసుల తరపున ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామిడి శ్రీనివాస్‌రెడ్డి కమీషనర్ సరస్వతిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో రోడ్ల నిర్మాణం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండు లైన్ల సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసి నిర్మించాలని ఆయన కోరారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: అరవింద్‌శర్మ

అమ్మవారు పూజలో పాల్గొన్న మురుకుంట్ల విజయభారతి అరవింద్ శర్మ